విషయము నెం. 256 :

రి.క.నెం.130/92-ఇమి-II,

విషయము :- ఉడా - విశాఖపట్నం - ప్రఖ్యాతిగాంచిన సంగీత విద్వాంసులు మరియు ఆంధ్ర యూనివర్సిటీ సంగీత విభాగమునకు సందర్శక ప్రొఫెసరు అయిన శ్రీ నేదునూరి కృష్ణమూర్తికి నివాస గృహము మరియు సంగీత కళాశాల కొరకు స్థలము కేటాయింపు గూర్చి.

—

ఎజెండా నోటు :

సంగీత చూడామణి మరియు ఆంధ్ర యూనివర్సిటీ సంగీత విభాగమునకు సందర్శక ప్రొఫెసరు అయిన నేదునూరి కృష్ణమూర్తి గారు వారియొక్క నివాస గృహము మరియు సంగీత కళాశాల నిర్మించుటకుగాను, విశాఖపట్నం పరిధిలో హెచ్.ఐ.జి. స్థలమును కేటాయించవలసినదిగా వారి లేఖ తే/16-02-1992ది ద్వారా గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ ముఖ్యమంత్రి వారికి కోరడమైనది. శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గారి లేఖ నకలును జతపర్చి ఆంధ్ర ప్రదేశ్ సర్కారు వారు నేదునూరి కృష్ణమూర్తి గారికి స్థల కేటాయింపు విషయమై విశాఖ నగరాభివృద్ధి సంస్థ వారి యొక్క అభిప్రాయము కొరకు పంపడమైనది.

పై విషయమును కూలంకషముగా పరిశీలించి, ఉడా పరిధిలో అభివృద్ధి చెందిన ప్రదేశములలో నేదునూరి కృష్ణమూర్తి గారికి కేటాయించుటకు స్థలములు ఏమియు లేవనియు, మరియు కొన్ని లేఔట్లలో అపసవ్యమైన కొన్ని స్థలములు గవర్నమెంటు వారి ఆదేశముల ప్రకారము సీల్డు కొటేషన్లు పిలిచి, కేటాయింపు చేయుడమైనదనియు, మరియు ఈ స్థలములకు చ.గ.ఒక్కింటికి రూ.700/- నుండి రూ.1800/-లు వరకు కొటేషన్లు వచ్చినవనియు, ఇంకను కొన్ని అపసవ్యమైన స్థలములు అమ్మకముగాక మిగిలిపోయినవనియు, సర్కారు వారికి తెలియపరుస్తూ, నేదునూరి కృష్ణమూర్తి గారికి స్థల కేటాయింపు విషయములో తగు ఆదేశముల నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ సర్కారు వారిని కోరడమైనది.

దీనిపై సర్కారు వారు వారి డి.ఓ. లేఖ తే/12-10-1992దిలో ముడసర్లోవ-వానిపాలెం లేఔటునకు ప్రక్కగా అభివృద్ధి చేయబోవు లేఔటులో నేదునూరి కృష్ణమూర్తి గారికి స్థల కేటాయింపు చేయు విషయమును ఉడా బోర్డు ముందుంచి ఉడా బోర్డు ప్రతిపాదనను మరియు వారి యొక్క రికమెండేషనుతో సహా గవర్నమెంటు వారికి తగు నిర్ణయము కొరకు పంపించవలసినదిగా కోరడమైనది.

సంగీతము, నృత్యము, క్రీడలు మొదలైన రంగములలో దేశ విదేశములతో గుర్తింపు మరియు పేరు ప్రఖ్యాతులు ఖ్యాతి సంపాదించిన వారికి రాష్ట్రములోను మరియు రాష్ట్ర ప్రభుత్వశాఖలలోను తగిన గుర్తింపు కావలసియున్నందున మరియు మన దేశములో ప్రతిభ కలవారిని తయారుచేయుటకు ఇండ్ల స్థలముల కేటాయింపులో ప్రత్యేకత చూపి వారికి కేటాయింపు విషయములో కొన్ని కార్యాచరణ సూత్రములు తయారు చేయవలసినదిగా ఉడా బోర్డును కోరడమైనది. ఇందులకు ఈ క్రింది అర్హతలు పరిగణనలోనికి తీసుకొనవలయునని ప్రతిపాదింపబడినది.

(ఎ) అంతర్జాతీయ స్థాయిలో నోబుల్ ప్రైజులు, మెగాసె అవార్డు, ఒలంపిక్ మెడలు, ఆసియాడ్ మెడలు మొదలగు అవార్డులు మరియు బహుమతులు పొందినవారికి.,

దయచేసి త్రిప్పిచూడుడు. .2/-

(బి) సంగీతము, నృత్యము మరియు క్రీడలు మొదలైన రంగములలో పద్మశ్రీ, పద్మభూషణ, పద్మ విభూషణ అవార్డులు అందుకొన్న వారిలో ప్రత్యేక స్థాయిని పొందిన వారికి మాత్రము పై కేటాయింపులను పరిమితము చేయవలయును.

ఈ విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను, ఉడా బోర్డు ముందుంచడమైనది.

SUBJECT NO.256 APPROVED.